# వైద్య నారాయణం

ఆరోగ్య సమాచార స్రవంతి | సంపుటి 1: సంచిక 6 | చీఫ్ పేట్రన్ డా. పి.నారాయణ




ఆరోగ్యమే మహాభాగ్యం. ఇది నిజం. అలా కాకుంటే ఎన్ని కోట్లున్నా అనుభవించే యోగ్యత ఉండదు. అందుకే అది మహాభాగ్యం. ధరలు పెరిగిన వస్తుత ప్రపంచంలో పేదవాడికి ఆరోగ్యం అందని ద్రాక్షపండైంది. చిటారు కొమ్మన నిల్చింది. అందుకే నారాయణ విద్యా,వైద్య సంస్థల అధిపతి డాక్టరు నారాయణ ఈ విషయాన్ని ఆలోచించారు. పేద, మధ్య తరగతికి వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. నారాయణ ఆస్పత్రిలో వైద్య చికిత్సకు వసతి, ఆహారం, శస్త్రచికిత్సలు, మందులు అన్నీ ఉచితంగా మార్చారు. ఇది ఎవరూ చేయలేని సాహసం. మనసున్న మారాజులు మాత్రమే తీసుకోగలిగిన నిర్ణయం. దీనికో పేరు పెట్టారు. ఆరోగ్యమస్తు అన్నారు. ఆ వివరాలను పరిశీలిద్దాం రండి.

## నారాయణ హాస్పిటల్‌లో ఉచితసేవ

# 'నారాయణ ఆరోగ్యమస్తు'

వైద్యం నేడు ఖరీదైన సేవగా మారింది. ఆర్థిక భారం మోయలేక సామాన్యుడికి బతుకుభారంగా తయారయ్యింది. ఈ పరిస్థితుల నుంచి నెల్లూరు జిల్లా ప్రజలకు విముక్తి కల్పించి, ప్రతి ఒక్కరికి ఆరోగ్య భద్రత కల్పించాలనే సంకల్పంతో ప్రారంభించిన పథకమే 'ఆరోగ్యమస్తు' ఉచిత సేవాపథకం. నారాయణ విద్యాసంస్థల ఛైర్మెన్ డాక్టర్ పి.నారాయణ ఆలోచన నుంచి ఉద్భవించిన ఈ పథకం వెనువెంటనే సేవా కార్యక్రమాలను ఆరంభిస్తోంది. ఈ పథకంలో భాగంగా నారాయణ హాస్పిటల్ జనరల్ వార్డులో ఇన్‌పేషెంట్‌గా చేరిన ప్రతిఒక్కరికీ వైద్యసేవలు, వసతి సౌకర్యాలు, మందులతో సహా అన్నీ ఉచితంగా అందించబడతాయి. అలాగే అవుట్ పేషెంట్ విభాగంలో వైద్యసేవలు, కొన్నిరకాల వైద్యపరీక్షలు ఉచితంగా అందించబడతాయి. దీన్ని అందరూ సద్వినియోగ పరుచుకోవలసి ఉంది.అందరికీ ఆరోగ్యం - ఇదే నారాయణ ధ్యేయం.



నారాయణ ఆరోగ్యమస్తు పథకాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న డా॥ జి.సుబ్రహ్మణ్యం, ఎస్.ఇందిర, డా॥ డి. రామ్మోహన్, డా॥ సతీష్, డా॥ వీరనాగిరెడ్డి, డా॥ సుబ్బారావు

### ఇన్‌పేషెంట్స్ (బెడ్ మీద చేరిన వారు) జనరల్ వార్డులో లభించే ఉచిత సేవలు :

అడ్మిషన్ చార్జీలు ఉచితం - ఆపరేషన్ చార్జీలు ఉచితం- నర్సింగ్ చార్జీలు ఉచితం
బెడ్ చార్జీలు ఉచితం - వైద్యపరీక్షలు (రక్తపరీక్షలు, ఎక్స్‌రేలు, స్కానింగ్ (అల్ట్రాసౌండ్, వగైరాలు ఉచితం)
మందులు ఉచితం - డాక్టర్ ఫీజు ఉచితం - భోజనం ఉచితం

### అవుట్ పేషంట్స్‌గా హాస్పిటల్‌కి వచ్చి పోయే వారికి అందించే ఉచిత సేవలు

డాక్టర్ కన్సల్టేషన్ - కొన్నిరకాల రక్త పరీక్షలు - ఇ.సి.జి., ఎక్స్‌రే

గమనిక : అవుట్ పేషంట్స్‌గా వచ్చిన వారికి మందులు ఉచితంగా ఇవ్వరు

### ఉచిత వైద్యసేవలు అందిస్తున్న విభాగాలు :

- జనరల్ మెడిసిన్ (సాధారణ వ్యాధుల విభాగం) -ఆప్తాలజి (కంటి వ్యాధుల విభాగము)
- జనరల్ సర్జరి (సాధారణ శస్త్రచికిత్సల విభాగం) -ఇ.యన్.టి. (చెవి, ముక్కు, గొంతు విభాగం)
- ఆర్థోపెడిక్స్ (కీళ్లు, ఎముకల విభాగం)-పల్మనాలజి (శ్వాసకోశ వ్యాధుల విభాగం)
- అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజి (కాన్పులు, గర్భకోశ వ్యాధులు) - డెర్మటాలజి (చర్మవ్యాధుల విభాగము) , ఫిజియోథెరపి

## నారాయణ ఆరోగ్యమస్తు ప్రారంభం

నెల్లూరులోని నారాయణ వైద్యశాలలో నిరుపేదలైన ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు 'ఆరోగ్యమస్తు' అనే కొత్త పథకాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు నారాయణ ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం తెలిపారు. నెల్లూరు గ్రామీణ మండలం చింతారెడ్డిపాళెంలోని నారాయణ ఆసుపత్రిలో జనవరి 3వ తేదిన నారాయణ ఆరోగ్యమస్తు కార్యక్రమాన్ని ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నారాయణ ఆరోగ్యమస్తు పథకాన్ని సేవే లక్ష్యంగా నారాయణ వైద్య సంస్థల్లో ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. జనవరి 6 నుంచి ప్రజలకు పథకం అందుబాటులోకి వస్తుందని తెలిపా రు. ప్రతిరోజు ఈ పథకం కింద ఉచితంగా వైద్యసేవలు అందిస్తామన్నారు. జనవరి మూడో వారం నుంచి జిల్లా అంతటా పథకాన్ని విస్తరిస్తామని పేర్కొన్నారు. ఉచిత రవాణా వసతి కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యమస్తు పథకం కింద జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, కాన్పులు, గర్భకోశవ్యాధులు, చెవి, ముక్కు, గొంతు, శ్వాసకోశ వ్యాధులు, చిన్నపిల్లల వ్యాధులు, కంటి సంబంధిత వ్యాధులు, మానసిక, చర్మవ్యాధుల విభాగాలకు ఉచిత వైద్య సేవలందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వీరనాగిరెడ్డి, ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ సుబ్బారావు, అదనపు మెడికల్ సూపరింటెండెంట్లు డా॥ సతీష్, రామ్మోహన్, ఏజీఎం భాస్కర్‌రెడ్డి, నర్సింగ్ డీన్ డా॥ ఎస్.ఇందిర తదితరులు పాల్గొన్నారు.





-2లో-


'నారాయణ ఆరోగ్యమస్తు' అద్భుతం

దీర్ఘ కాలిక కడుపు నొప్పికి కారణం -3లో-

విరిగి నొక్కుపడిన నుదిటి భాగానికి

అరుదైన కాస్మొటిక్ సర్జరీ


-వివరాలు 4లో..



సంతాన రాహిత్యం శాపమా?


-వివరాలు 5లో..



జనవరి 2014 | ఎడిటర్- ఫయాజ్ | వెల అమూల్యం

# ఆహార పదార్థాలు ఇరుక్కుంటే ఏం చేయాలి?



శస్త్రచికిత్సను విశదపరిచే వివరాలు

మనం ఆత్రుతగా ఆహారాన్ని భుజిస్తుంటాం. ఆహార పదార్థాలు గాని అందులోని ఘన పదార్థాలైన ఎముక, మాంసపు కండలు మొదలైనవి అన్నవాహికలో ప్రయాణిస్తూ అన్నవాహిక నొక్కు దగ్గర ఇరుక్కుపోతుంటాయి ఇలా పిల్లలు, పెద్దలలో ఈ విధమైన ఇబ్బంది సహజం. అందులో 80శాతం పిల్లల్లో నాణేలు ఇరుక్కుంటుంటాయి. అందులో కొన్ని కిందికి దిగి పొట్టలోనికి జారిపోతాయి. మరికొన్ని లావుగా ఉన్నవి పొట్టలోకి జారిపోకుండా అన్నవాహికలోనే ఇరుక్కుంటాయి.అందువలన వీటిని ఎండోస్కోపి పైపు ద్వారా తీయవలసి ఉంటుంది. అన్నవాహికలో కొన్ని


డా॥ తంగప్పన్,
మెడికల్ గ్యాస్ట్రో

సమయాల్లో నీరు తాగకుండా మాత్రలు మింగుతుంటాం. కొన్ని సార్లు ప్రమాదవశాత్తు కట్టుడు పళ్లు మింగటం వల్ల అవి ఇరుక్కుపోతుంటాయి. వీటివలన అన్నవాహికకు గాయం కావడం అన్నవాహిక చిరిగిపోవడం, పుండు అవుతుంది. ఆహారం భుజించలేని పరిస్థితి వస్తుంది. ఈ రకమైన ఇబ్బందిని తొలగించడానికి ఎండోస్కోపిని ఉపయోగిస్తుంటారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ తంగప్పన్ సాధ్యమైనంతవరకు ఆపరేషన్ చేయకుండా ఇటువంటి ఇబ్బందులను తొలగిస్తుంటారు.


## తెలుసుకుందాం..


# దీర్ఘకాలిక కడుపు నొప్పికి కారణం

పాంక్రియాస్ గ్రంధి పొట్ట చివరి భాగాన ఉంటుంది. ఇది మనం తీసుకున్న ఆహారం జీర్ణం అయ్యేందుకు కారణమైన రసాయనాలను ఉత్పత్తి చేస్తూ శరీరంలోని షుగర్ లెవల్స్‌ను క్రమబద్ధీకరిస్తుంది.

దీనికి జబ్బుచేస్తే దీర్ఘకాలిక కడుపునొప్పితో అన్నం తిన్న వెంటనే పొట్ట ఉబ్బి పోవడం,


డా॥ జి.వరప్రసాద్
సర్జికల్ గ్యాస్ట్రో




రోగికి తీసిన సిటీ స్కాన్ చిత్రం

అజీర్ణం చేయడం జరుగుతుంది.ఈ గ్రంథికి జబ్బు ఎలా వస్తుంది అంటే మద్యం తాగడం, సిగరెట్లు కాల్చడం, కొవ్వు, నూనెతో కూడిన ఆహారపదార్థాలు. తీపి పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వలన జబ్బు వస్తుంది.

ఎలా నిర్ధారిస్తారు: ఈ వ్యాధిని స్కానింగ్ ద్వారా, సి.ఇ.సి.టి పరీక్షల ద్వారా, రక్తంలో కొన్ని రకాలైన ఎంజైమ్స్‌ను పరీక్షించడం ద్వారా ఈ వ్యాధిని నిర్ధారిస్తారు. ఈ వ్యాధి ముదిరితే భాగం మూసుకుపోవడం, ఆహారం తీసుకోలేక మనిషి బలహీనపడతారు. ఈ వ్యాధి ఒత్తిడి వలన, దిగులు వలన, ఆత్రుతల వలన ఎక్కువవుతుంది.

చికిత్స: ఈ వ్యాధిని రెండు రకాలుగా చికిత్స చేయవచ్చు మందులతో నయం చేయవచ్చు.వ్యాధి తీవ్రతను బట్టి అపరేషన్ ద్వారా నయం చేయవచ్చు.ఈ వ్యాధి తో ఇబ్బందిపడేవారు నారాయణ ఆసుపత్రిలోని సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ చికిత్స విభాగం నందు

# చెంపనొప్పికి శస్త్ర చికిత్స





50 ఏళ్ల వయస్సు గల ఒక మహిళ తీవ్రమైన కుడివైపు చెంపనొప్పితో సంవత్సరం నుంచి బాధపడుతోంది. ఈ నొప్పి మాటిమాటికి వచ్చేది. అన్నం నమలటానికి, బ్రష్ చేసుకోవడానికి ముఖం కడుక్కోవడానికి వీలులేనంత గా బాధించేది. ఒక ఏడాది పాటు కొన్ని ఆసుపత్రులలో చూపించుకోని మందులు వాడుతున్నా తగ్గలేదు.దీంతో నారాయణ ఆసుపత్రిలోని న్యూరోసర్జరీ విభాగంలోని డా॥ హరీషా గారిని సంప్రదించింది. డాక్టరు ఆమెకు కుడివైపు తలభాగానికి యం.ఆర్.ఐ స్కానింగ్ చేయించి చూశారు. కుడివైపున తలలో ఐదోనరం (ట్రైజెమినల్ నరం ) మీద ఒక రక్త నాళం ప్రయాణిస్తూ ఈ నరాలపై ఒత్తిడి చేస్తున్నందువలన ఈ విధమైన చెంపనొప్పి వస్తోందని గ్రహించారు. దీని వలన

తల కుడిభాగంలో రోగ నిర్ధారణ కోసం తీసిన చిత్రం

← ఆపరేషన్ తర్వాత రోగి పరిస్థితి

శస్త్రచికిత్స (మైక్రోవాస్కులర్ డీ కంప్రెషన్ సర్జరీ) ద్వారా ఐదోనరం పై ఉన్న రక్తనాళం ఒత్తిడిని తగ్గించాలని భావించారు. ఎంతో జాగ్రత్తగా రక్తనాళానికి నరానికి ఎటువంటి గాయం జరగకుండా వేరుచేసి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు చెంపనొప్పి తగ్గిపోయింది. ఆపరేషన్ తర్వాత ఆ మహిళ తన దైనందిన కార్యక్రమాలను సాఫీగా చేసుకుంటోంది



డా॥ హరీషా, న్యూరోసర్జన్

## శస్త్ర విజయాలు

### విరిగి నొక్కుపడిన నుదిటి భాగానికి

# అరుదైన కాస్మొటిక్ సర్జరీ




ఆపరేషన్‌కు ముందు నొక్కబడిన నుదురు (1-2 చిత్రాలు); ఆపరేషన్ తర్వాత నుదురు (3వ చిత్రం)

20 ఏళ్ల వయస్సు గల ఓ యువకుడు ఏడాది క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ముఖ భాగంలోని నుదుటిభాగానికి దెబ్బ తగిలింది, నుదిటి ఎముక విరిగి లోపలికి వత్తుకొని పోయింది.దీనివల్ల నుదుటి మీద అందవిహీనమైన నొక్కు ఏర్పడింది.ఆ యువకుడు నారాయణ ఆసుపత్రిలోని ప్లాస్టిక్ సర్జరీ నిపుణులు డాక్టర్ అమర్ రఘునారాయణను సంప్రదించాడు. డాక్టరు అత్యంత నైపుణ్యంతో ఆ యువకుడి తలలోని పుర్రె ఎముకలోని తగినంత భాగాన్ని తీసి నుదుట ఏర్పడిన నొక్కు భాగానికి సర్జరీ ద్వారా అమర్చారు. ఎలాంటి మచ్చలు, ముడతలు, బుడిపెలు లేకుండా ప్రమాదానికి మునుపు ఎలా ఉన్నాడో అలాంటి రూపాన్ని ఈ శస్త్రచికిత్స ద్వారా వచ్చేలా చేశారు.డాక్టరు ఇలాంటి కాస్మొటిక్ సర్జరీలను ఐదారేళ్లనుంచి ఎంతో నైపుణ్యంతో విజయవంతంగా నిర్వహిస్తున్నారు.



డా॥ అమర్ రఘునారాయణ,
ప్లాస్టిక్, కాస్మొటిక్ సర్జన్



ఎముకల పరిస్థితిని వివరించే 3-డి సిటీ స్కాన్ చిత్రాలు



### అధునాతనమైన సమర్ధ సామర్థ్యం కలిగిన

# రక్తపరీక్షల పరికరం

చెన్నై, హైదరాబాద్, విశాఖపట్టణం వంటి ప్రముఖ నగరాలకే పరిమితమైన ఈ అధునాతన పరికరం ఇప్పుడు మన నెల్లూరులోని నారాయణ ఆసుపత్రిలో అందుబాటులో కలదు. ఈ పరికరం ద్వారా గంటకు 600 పరీక్షలను కొద్దిపాటి మానవ సహాయంతో నూరు శాతం ఖచ్చితమైన ఫలితాలను పొందవచ్చును.

ఈ పరికరం ద్వారా రక్తంలోని షుగర్, క్రొవ్వు శాతం, కిడ్నీలకు సంబంధించిన రక్తపరీక్షలు, లివర్ కి సంబంధించిన, గుండెకు సంబంధించిన రక్తపరీక్షలు, మెదడు రక్తనాళముల పరీక్షలు మరియు శరీరంలో ఉండే కాల్షియం, ఐరన్, ఫాస్పరస్ లాంటి కొన్ని పరీక్షలను నిర్వహించవచ్చును. ఈ పరీక్షలు మాత్రమే కాకుండా శరీరంలోని నీటి శాతం, మూత్రమునకు సంబంధించిన అన్ని పరీక్షలు అతి తక్కువ సమయంలో నిర్వహించుకొనవచ్చును.

## యాంత్రిక అద్భుతాలు



డా॥ కె.రామలింగం, అసోసియేట్ ప్రొఫెసర్, సెంట్రల్‌ల్యాబ్



# అధునాతన సమగ్ర సామర్థ్య హార్మోన్ విశ్లేషణల పరికరం

మహానగరాలకే పరిమితమైన ఈ పరికరం ద్వారా గంటకు 100 పరీక్షలను ఖచ్చితమైన ఫలితాలు వచ్చేటట్లుగా నిర్వహించవచ్చు. ఈ మిషన్ వలన రక్త నమూనాల ద్వారా అన్ని రకాలైన క్యాన్సర్ చిహ్నాలను గుర్తించవచ్చు, లివర్ క్యాన్సర్, బ్రెస్ట్‌క్యాన్సర్, ప్రోస్టేట్, కోలన్, స్టమక్, ఓవరి గర్భాశయ క్యాన్సర్లను ఖచ్చితంగా నిర్ధారించవచ్చు.ఇవి మాత్రమే కాకుండా థైరాయిడ్ హార్మోన్స్, సెక్స్ హార్మోన్స్, బోన్ హార్మోన్స్, ఫెర్టిలిటి హార్మోన్స్ (సంతాన సాఫల్య), మెటబాలిక్ హార్మోన్స్, డయాబెటిక్ హార్మోన్స్ .రక్తహీనత, విటమిన్స్ శాతాన్ని కూడా ఖచ్చితంగా నిర్ధారించవచ్చు.

# కొత్తబలగం

**నారాయణ వైద్యశాల వైద్య సేవలకు ప్రఖ్యాతి గాంచింది. నెల్లూరు, పొరుగునున్న మూడు జిల్లాలకు సేవలను అందిస్తోంది. ఎందరో ప్రఖ్యాత వైద్యులు ఇక్కడ సేవలను అందిస్తున్నారు. నదులన్నీ మహాసముద్రంలో కలిసినట్లుగా విభిన్న ప్రాంతాల్లో పేరుగాంచిన వైద్యులంతా ఇక్కడ సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నారు. వారి రాకతో రోగులకు మరిన్ని సేవలు లభించే అవకాశం ఏర్పడింది. అలా కొత్తగా వచ్చి చేరిన వైద్య ప్రముఖుల వివరాలను దిగువనిస్తున్నాం.**

డా॥ యం. శైలజా: ఆప్తాలమాలజి, ఎంబీబీయస్ - డా॥ యన్.టి.ఆర్ యూనివర్శిటి ఆఫ్ హెల్త్ సైన్సెస్, విజయవాడ : యం.యస్ - ఆంధ్ర మెడికల్ కాలేజ్, విశాఖపట్టణం



డా॥.కె. చంద్రాబబుల్ రెడ్డి: జనరల్ మెడిసన్, ఎంబీబీయస్ - గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, అనంతపూర్, యం.డి - రాజీవ్‌గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌సైన్సెస్, కర్నాటక.



డా॥ పి. బిందురెడ్డి : కాన్పులు , గర్భకోశవ్యాధులు ఎంబీబీయస్ - గుంటూర్ మెడికల్ కాలేజ్, గుంటూరు. యం.డి - కాటూరి మెడికల్ కాలేజ్, గుంటూరు.



డా॥ వి.యస్.సి కృష్ణా విష్ణుబొట్ల : జనరల్ సర్జరీ, ఎంబీబీయస్ - కస్తూర్బా మెడికల్ కాలేజ్, మణిపాల్, యం.యస్ - జె.యన్ మెడికల్ కాలేజ్, బెల్గాం.



డా॥ కె. హరికృష్ణా రెడ్డి : ఆర్థోపెడిక్స్, ఎంబీబీయస్ - వి.యం.కె.వి మెడికల్ కాలేజ్, సేలం, యం.యస్ - శ్రీరామచంద్ర యూనివర్శిటి, చెన్నై



డా॥ సి. శంకర నారాయణ :పిడియాట్రిక్స్, ఎంబీబీయస్ - కర్నూల్ మెడికల్ కాలేజ్, కర్నూలు యం.యస్- కర్నూల్ మెడికల్ కాలేజ్, కర్నూలు, డి.సి.హెచ్ - యస్.వి మెడికల్ కాలేజ్, తిరుపతి.



# దగ్గులో రక్తమొస్తే టీబీనా?

డాక్టర్ పి.జ్యోతి, పల్మనాలజిస్ట్.



ప్రశ్న : డాక్టర్ గారు, నాకు గత రెండు నెలలుగా దగ్గు ఉన్నది. దగ్గినపుడు గళ్ల వస్తుంది. 2-3 సార్లు గళ్లతో పాటు రక్తం కూడా పడ్డది. మా ఊళ్లో ఆర్.ఎం.పీ డాక్టర్‌కు చూపిస్తే టి.బి అయి ఉండవచ్చని చెప్పారు. నాకు టి.బి ఉన్నదీ లేనిదీ తెలుసుకోవడం ఎలా? నా వ్యాధి పూర్తిగా తగ్గుతుందా? తగిన మందులు సూచించగలరు.

జవాబు : మీరు చెప్పిన లక్షణాలను బట్టి టి.బి. జబ్బు ఉండే అవకాశం ఎక్కువగా ఉన్నది. వ్యాధి నిర్ధారణకై ఛాతికి ఎక్స్‌రే, గళ్ల పరీక్షలు చేయించు కోవాలి. వీటిలో గళ్ల పరీక్ష ముఖ్యమైంది. ఇది అన్ని ప్రాథమిక వైద్య కేంద్రాలు, గవర్నమెంట్, గుర్తింపు పొందిన ప్రైవేటు వైద్యశాలల్లో (డాట్స్ సెంటర్స్) పూర్తి ఉచితంగా చేసి, దానికి తగిన మందులు కూడా ఉచితంగానే అందజేస్తారు. టి.బి. చికిత్సకు సంబంధించి ముఖ్యంగా గుర్తుంచుకోవల్సింది ఏమిటంటే..వ్యాధి తీవ్రతను బట్టి ఈ మందులు 6 నుంచి 8 నెలల పాటు క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. ఇలా వాడినట్లయితే వ్యాధి పూర్తిస్థాయిలో తగ్గే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి.

# ప్రశ్నకు సమాధానం

## సంతాన రాహిత్యం శాపమా?

డా॥ లలిత, గైనకాలజిస్టు



(1) సంతాన రాహిత్యం అంటే ఏమిటి ?

(జ) వివాహమైన తరువాత భార్యా భర్తలు ఒక సంవత్సరం వివాహ జీవితం గడిపిన తరువాత సంతానలోపం ఉంటే దానిని సంతాన రాహిత్యం అంటారు.

(2) సంతాన రాహిత్యం - కారణాలు?

స్త్రీలు - 40 శాతం, పురుషులు - 40 శాతం, స్త్రీలు , పురుషులు - 10 శాతం, ఇతర కారణాలు - 10 శాతం

స్త్రీలలో కారణాలు :- అండాశయంలో నీటి తిత్తులు, ఎండోమెట్రియోసిస్, అండాశయ గడ్డలు, హార్మోన్ లోపాలు, 30 ఏళ్ల పైబడిన వివాహము, ఊబకాయం, మధుమేహము, థైరాయిడ్ పురుషులలో కారణాలు :- ఊబకాయము , మధుమేహము, పొగ, మద్యం సేవించే అలవాటు, వీర్యకణ లోపాలు

(3) సంతాన రాహిత్య లోపం తెలుసుకోవడం ఎలా ?

(జ) స్త్రీలలో :- స్కానింగ్, గర్భసంచి పొర ముక్క పరీక్ష, గర్భనాళాల పరీక్ష, అండాశయాల పరీక్ష గర్భసంచి ద్వారంలో మ్యూకస్ పరీక్ష, థైరాయిడ్ , మధుమేహ పరీక్ష

పురుషులలో :- వీర్య పరీక్ష వృషణాల ముక్క పరీక్ష థైరాయిడ్, మధుమేహ పరీక్ష

3) కారణాల లోపం ప్రకారం చికిత్స సఫలం కాకపోతే ఐ.యు.ఐ లేదా ఐ.వి.ఎఫ్ ఆఖరి ప్రయత్నంగా చూసుకోవాలి.

(4) సంతాన రాహిత్య చికిత్స ఎలా ?

(జ) 1) భార్యాభర్తల కౌన్సిలింగ్. 2) లోపాల ఆధారంగా భార్యాభర్తల వ్యక్తిగత చికిత్స

(5) సంతాన రాహిత్యాన్ని నివారించడం ఎలా ?

(జ) సుఖవ్యాధుల నివారణకు కండోమ్ వాడడం.

ఎక్కువరోజులు ఓరల్ కాంట్రాసెప్టివ్ పిల్స్ వాడకపోవడం.

పొగ, మద్యపానాలను నివారించడం. ఊబకాయ నివారణ. థైరాయిడ్, మధుమేహ నివారణ. త్వరితంగా డాక్టరుని సంప్రదించడం.

# 'నారాయణ' వైద్య పరిశోధక విభాగానికి అంతర్జాతీయ గుర్తింపు

**రెండు అవార్డులు కైవసం**



విలేఖరుల సమావేశంలో అవార్డుల వివరాలను వెల్లడిస్తున్న డా॥ పసుపులేటి శ్రీనివాసరావు, డా॥ కేఎస్‌వీకే సుబ్బారావు, డా॥ జి.సుబ్రహ్మణ్యం, డా॥ ఎస్‌సతీష్, డా॥ డి.రామ్మోహన్

నెల్లూరు గ్రామీణ మండలం చింతారెడ్డిపాళెంలోని నారాయణ వైద్య కళాశాలలో డిసెంబరు 31న ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డా॥జి.సుబ్రహ్మణ్యం మాట్లాడారు. వైద్య విద్య, వైద్య రంగం, పరిశోధన రంగాల్లో నారాయణ సంస్థలు తమ స్థానాన్ని చాటుతున్నాయని తెలిపారు. ఎస్వీయూ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో పలు అంశాలపై దేశ, విదేశాల ప్రతినిధులు 245 పరిశోధన పత్రాలను సమర్పించారు.

5th Congress of Federation of Physiological Society (FIPS) ఆధ్వర్యంలో గత ఏడాది డిసెంబరు 17, 19 తేదీల్లో ఎస్వీ యూనివర్సిటీలో Physiology, Ethnopharmacology, Biotechnology and Health Therapeutics (PEBHT - 2013) అనే అంతర్జాతీయ సదస్సు జరిగింది. నారాయణ మెడికల్ కాలేజిలోని పరిశోధక విభాగంలోని పరిశోధకుడు డా॥ పసుపులేటి శ్రీనివాసరావు నేతృత్వంలోని పరిశోధక బృందం సమర్పించిన పత్రం (వయో వృద్ధుల్లో పాలినా రసంతో జీర్ణవ్యవస్థ మెరుగుదల) అనే అంశంపై ఉత్తమ పరిశోధనకు మొదటి స్థానం లభించింది. ఈ బృందంలో ప్రొ.డా॥ ఉంగరాల సత్యానంద్ ప్రొ.డా॥ ఎస్. ఇందిర, ప్రొ.డా॥ వెంకట కృష్ణన్ పాల్గొన్నారు.

అలాగే జిల్లాలోని విక్రమ సింహపురి యూనివర్సిటీ, నార్త్ టెక్సాస్ యూనివర్సిటీ సంయుక్తంగా గత ఏడాది డిసెంబరు 27, 28, 29 తేదీల్లో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పర్యావరణ కాలుష్యం, పోషణ, జన్యు శాస్త్రం, కేన్సర్, బయాలజి చికిత్స విధానాలకు సంబంధించి పలువురు పరిశోధన పత్రాలను సమర్పించారు. ఇందులో 260 పరిశోధక పత్రాలు సమర్పితమయ్యాయి. అందులో (సముద్ర తీరపు చక్కెర వ్యాధి గల మహిళల్లో మూత్రనాళ వ్యాధులు) అనే అంశంపై డా॥ పసుపులేటి శ్రీనివాసరావు నేతృత్వంలోని పరిశోధక బృందం డా॥ రామేశ్వర్‌రెడ్డి, డా॥సన్నేష్‌రెడ్డి, ప్రొ. కాళిదాసు, డా. కె.జితేంద్ర, డా॥ వెంకటకృష్ణన్‌లు సమర్పించిన పరిశోధక పత్రానికి ఉత్తమ ద్వితీయ పరిశోధన అవార్డు లభించింది. ఈ పరిశోధనలకు నేతృత్వం వహించిన డా॥పసుపులేటి శ్రీనివాసరావు, వారి బృందాన్ని నారాయణ విద్యాసంస్థల ఛైర్మన్ డా॥ పి.నారాయణ, నారాయణ వైద్యవిద్యాసంస్థల డైరెక్టర్ డా॥జి.సుబ్రహ్మణ్యంలు అభినందనలు తెలియజేశారు. ఇది సంస్థకే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంటు డా॥ సుబ్బారావు, అడిషనల్ సూపరింటెండెంటు డాక్టర్ సతీష్, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ ఇందిర పాల్గొన్నారు.

నారాయణ ఆస్పత్రి సీఈవో

## డా॥ విజయ మోహన్‌రెడ్డి



డాక్టర్ విజయ మోహన్‌రెడ్డి చెన్నారెడ్డి, నారాయణ ఆసుపత్రి సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. ఈయనకు వైద్య సంస్థల నిర్వహణలో ఎంతో అనుభవముంది. స్వతహాగా డాక్టరైన ఈయన ఆస్పత్రి నిర్వహణా యాజమాన్యానికి సంబంధిన కోర్సులను చదివారు. వాటిని ఆచరణలో పెట్టి ఎన్నో విజయాలను సాధించారు. ఆయా సంస్థలకు పేరు ప్రఖ్యాతులను తెచ్చిపెట్టారు. హైదరాబాదులోని సెయింట్ థెరిస్సా హాస్పిటల్, ఇరాన్‌లలో పనిచేశారు. ఆ తర్వాత సెయింట్ థెరిస్సా హాస్పిటల్, యశోదా హాస్పిటల్స్, గ్లోబల్ హాస్పిటల్స్‌లను వివిధ హోదాల్లో చక్కగా నిర్వహించారు. పరిపాలనా పద్ధతుల్లో నూతన ఆవిష్కరణలను తీసుకువచ్చి ప్రజలకు చేరువ చేశారు.. ఎన్నో కొత్త పద్ధతులను ప్రవేశపెట్టి తనదైన శైలిని చూపించారు.

## వైద్య ఆచార్య



| | |
|---|---|
| పేరు | : డాక్టర్ టి.వెంకటకృష్ణన్ |
| స్వస్థలం | : చెన్నై, తమిళనాడు |
| ఎంబీబీఎస్ | : మద్రాస్ మెడికల్ కాలేజ(1974) |
| ఎం.డి | : మద్రాస్ మెడికల్ కాలేజ (1982) |
| ప్రస్తుత హోదా | : ప్రొఫెసర్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ (జనరల్ మెడిసిన్), నారాయణ వైద్య కళాశాల. |
| వయస్సు | : 63 ఏళ్లు |
| అవార్డులు | : మద్రాస్ స్టాన్లీ మెడికల్ కళాశాలలో రెండుసార్లు ఉత్తమ అధ్యాపకుడు. |
| ప్రాతినిధ్యం | : చెన్నై, పూరీలలో జరిగిన జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో ప్రాతినిధ్యం |

# నారాయణ వైద్యశాలలోని విభాగాలు



నారాయణ వైద్యశాలలో ఏ వ్యాధికైనా చికిత్స చేసేందుకు ఒక విభాగం ఉంది. ఇక్కడ నిపుణులైన వైద్యులు ఉన్నారు. ఆయా విభాగాల వివరాలివి.

పడకలు : 1,280 ప్రత్యేక విభాగాలు : 22

ఇంటెన్సివ్ కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 23

బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు
దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

## స్పెషాలిటీలు

1) సాధారణ వ్యాధులు 2) శస్త్ర చికిత్సలు 3) కీళ్లు, ఎముకల చికిత్స 4) అత్యవసర చికిత్స 5) కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు 6) చిన్నపిల్లల వ్యాధులు 7) కంటి వ్యాధులు 8) శ్వాసకోశ వ్యాధులు 9) చెవి, ముక్కు, గొంతు వ్యాధులు 10) చర్మ వ్యాధులు 11) మానసిక వ్యాధులు 12) దంత వ్యాధులు

## సూపర్ స్పెషాలిటీలు

1) గుండె సంబంధిత వ్యాధులు 2) గుండె శస్త్రచికిత్సలు 3) మెదడు నరాల చికిత్సలు 4) మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు 5) కిడ్నీ వ్యాధులు, 6) మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స 7) ఎండో క్రైనాలజి 8) ఉదరకోశ వ్యాధులు 9) ఉదరకోశ శస్త్రచికిత్సలు 10) ప్లాస్టిక్ సర్జరి

## సంప్రదించవలసిన అధికారులు

| | |
|---|---|
| డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, (డైరెక్టర్), | 9491042922 |
| డాక్టర్ ఎస్. విజయ్‌కుమార్ (కో-ఆర్డినేటర్), | 9848549324 |
| డాక్టర్ కె.ఎస్.వి.కె. సుబ్బారావు, (మెడికల్ సూపరింటెండెంట్), | 9491793547 |
| డాక్టర్ సి. విజయమోహన్‌రెడ్డి (సీఈవో), | 9490166644 |
| డాక్టర్ డి. రామ్మోహన్, (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490795836 |
| డాక్టర్ ఎస్. సతీష్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490166094 |
| సిహెచ్ భాస్కర్‌రెడ్డి (ఎ.జి.ఎం), | 9490166200 |